RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 238 బుధవారం జూన్ 25 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## బొత్తలపాలెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీ

మనప్రజాప్రతినిధి//పాలకీడు: ఈరోజు పాలకీడు మండలం బొత్తలపాలెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక జరగడం జరిగింది.సూర్యాపేట జిల్లాలో ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేయడమే ముఖ్య లక్ష్యం గద్దెలు లేనిచోట గద్దెలను ఏర్పాటు చేసుకోవాలని తెలుపుతూ జులై 7న జరిగే 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ప్రతి మాదిగ వాడవాడలో మందకృష్ణ మాదిగ చేసిన ఉద్యమంపై ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తులో కూడా మందకృష్ణ మాదిగ తీసుకున్న నిర్ణయాన్ని మేమంతా ఏకమై ఎప్పటికీ వెన్నంటూ ఉండి నడుస్తాం.. ఈరోజు బొత్తలపాలెం






గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీ విజయవంతంగా కావడం జరిగింది అలాగే ఎమ్మార్పీఎస్ నూతన జెండా దిమ్మె శంకుస్థాపన,భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక సభ్యుల పేర్లు బోత్తల పాలెం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు దేవరకొండ కరుణాకర్, ఉపాధ్యక్షులు గోల్కొండ అంజి,కార్యదర్శి దేవరకొండ గోపీచంద్,ప్రధాన కార్యదర్శి పులకట్ల మురళి, రవి అధికార ప్రతినిధి గోల్కొండ రవి, కార్యవర్గ సభ్యులు, నాగేల్లి పెద్ద గురువయ్య, పొలకట్ల సతీషు, కడప నాగరాజు, పొలకట్ల గురువయ్య, పొలగట్ల హరీష్, దేవరకొండ వీరయ్య, నాగలి చిన గురువయ్య, పొలగట్ల గోపి, తల కప్పల నరేష్, వడ్లమూరి సైదులు, బరపటి మన్మధ వర్మ వర్మ, జి వేణు, పి గోపి, పొలగట్ల మహేష్, పోతుగంటి విజయ్, మచ్చ రాంబాబు, అమరవరపు నాగరాజు, ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎంఆర్పీఎస్ ఇంచార్జి ఇంజమూరి మల్లయ్య మాదిగ అధ్యక్ష వహించగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ నియోజకవర్గ ఇన్చార్జి బచ్చులకూరి ప్రసాద్ మాదిగ ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి కార్యదర్శి ములుగురి రాజు మాదిగ పాలకీడు మండల ఎమ్మార్పీఎస్ కో ఇంచార్జ్ పోతుగంటి మధు మాదిగ పాల్గొన్నారు.

## డ్రగ్స్ పై అవేర్నెస్ కార్యక్రమం

సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 24 :సత్తుపల్లి పోలీస్ వారి ఆధ్వర్యంలో డ్రగ్స్ అవేర్నెస్ వీక్ వారం రోజులు జరిగే ఈ కార్యక్రమాన్ని ఈ రోజు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సత్తుపల్లి నందు ని ం ్ వ ఏ ి ా ం చ ్ డ ్ ం జరిగింది,ఈకార్యక్రమంను ఉద్దేసించి కల్లూరు ఏ సి పి రఘు గారు మాట్లాడుతు ప్రస్తుత కాలంలో స్కూల్స్ మరియు కాలేజి లో డ్రగ్స్, గంజాయి వాడకం అక్కడక్కడ కనబడుతుంది, దీనికి అలవాటు పడిన విద్యార్థులు తన భావిభరత జీవితాన్ని ఇరవై సంవత్సరాల లోపే సర్వనాశనం చేసుకుంటుంన్నారని, వాటికి దూరంగా



ఉండాలని, ఎవరైనా వాడుతున్నారని తెలిస్తే పోలీస్ వారికి వెంటనే తెలియజేయాలని అన్నారు, అలాగే ప్రిన్సిపాల్ డా " బి. భాగ్యలక్ష్మి మాట్లాడుతు గంజాయి, డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుండి పూర్తిగా తరిమి వేయాలని, విద్యార్థులు వాటి జోలికి వెళ్ళకూడదని తెలియజేసారు అలాగే సత్తుపల్లి యస్ ఐ రఘు గారు ఈ కార్యక్రమం పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు గెలుపొందిన విద్యార్థులకు ఏ సి పి గారి చేతుల మీదగా బహుమతులు అందించడం జరిగింది,

## మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా పోలీసు కళాబృందం

మనప్రజాప్రతినిధి //నార్యపేట జిల్లా:సూర్యాపేట జిల్లా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా తిరుగుతూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం చేస్తున్నారు. దీనిలో భాగంగా ఈరోజు సూర్యాపేట పట్టణ కేంద్రంలో ఖమ్మం ఎక్స్ రోడ్ వద్ద కూరగాయల, పండ్ల వ్యాపారులకు, దుకాణాల యజమానులకు మాదకద్రవ్యాల మత్తు వల్ల జరిగే అనర్థాలు వాటి దుష్ప్రభావం గురించి పోలీస్ కళాబృందం వారు సాంస్కృతిక కార్యక్రమాలతో అవగాహన కల్పించారు. అనంతరం కొత్త



బస్టాండ్ వద్ద ప్రయాణికులకు ఆటో డ్రైవర్లకు వీటి గురించి అవగాహన కల్పించారు. మన సమాజం నుండి డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాలను తరిమి వేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమం నందు ఎస్సై సైదులు, కళా బృందం సిబ్బంది ఉన్నారు

## భారత రాజ్యాంగంలో హక్కు అందరికి ఉంది






**-ప్రతి నెల పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలి.**

**-అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలాన్ని గుర్తించే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి.**

**-ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ**

**-రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్,చైర్మన్ బక్కి వెంకటయ్య**

మనప్రజాప్రతినిధి//మెదక్ జూన్ 24: జిల్లాలో ఎస్సి, ఎస్టీల సమస్యలు తక్షణ పరిష్కా రానికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెం కటయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఎస్పి ఎం.వి శ్రీనివాసరావు, ఆదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పి మహేందర్, డిఆర్ఓ భుజంగరావు, షెడ్యూలు కులాల అధికారి ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు రేణిగుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్, రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, కె .నీలాదేవి తో కలిసి ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కె "సులు, భూ సమస్యలు, సర్వీస్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ. ఎస్సీ, ఎస్టీ కేసులు పరిష్కారానికి కృషి చేయాలన్నారు . భారత రాజ్యాంగంలో ఇచ్చిన హక్కు లను అనుభవించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని అందరు సమానమేనని వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ప్రతినెల మూడు నెలలకు ఒకసారి తప్పక జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశా లు నిర్వహించాలని తెలిపారు. ప్రతినెల పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలని, శాఖల వారి అధికారులు పాల్గొనాలని సూచించారు. అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. అన్ని మండలాల్లో ప్రతి నెల చివరి వారంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ అధికారులు పౌర హక్కుల దినో త్సవం నిర్వహణపై కార్యాచరణ తయా రు చేయాలని, దినోత్సవ సమాచారం కమిషన్ కు పంపాలని తెలిపారు. పౌర హక్కుల దినోత్స వ నిర్వహణపై ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని, అన్నారు. ఎస్సి,ఎస్టీల హక్కుల గురించి, చట్టాలు గురించి అవగా హన కల్పించాలని తెలిపారు. పౌర హ క్కుల దినోత్సవం నిర్వహిస్తే సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించేందుకు అవకా శం ఉంటుందని తెలిపారు. కమిషన్ అన్ని జిల్లాలో పర్యటించి చట్టంలో అందరూ సమానమేననే విధంగా అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో ఎలాంటి విచా రణ అవసరం లేకుండా తక్షణమే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని పోలీస్ శాఖకు సూచించారు.ఎస్సి, ఎస్టీ లకు మంజూరైన యూనిట్లకు సబ్సిడీ నిధులు మంజూరు. కృషి చేయాలని సూచించారు. పెండింగ్ వివరాలు కమిషన్ కు ఇస్తే మంజూరుకు ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కలెక్టర్ల సమావేశంలో ఎస్సీ ఎస్టీ పథకాలపై చర్చించి వారి అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించినట్లు తెలిపారు. జిల్లాలో అంబేద్కర్ భవనం నిర్మాణానికి స్థల పరిశీలన చేయడం జరిగిందని ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసి ప్రతిపాదనలు సిద్ధం



చేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. అంబేద్కర్ భవన్ నాలెడ్జ్ సెంటర్ గా అందరికీ ఉపయోగపడేలా తీర్చిదిద్దామని తెలిపారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ విషయంలో మున్సిపల్ కౌన్సిల్ తో సంప్రదించి మున్సిపాలిటీ ఆదాయ మార్గాలు పెంపొందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాజీవ్ యువ వికాస పథకం సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన వెంటనే. గ్రౌండింగ్ ప్రక్రియ నిర్వహిస్తామన్నారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ ఎస్టీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## విధుల నిర్వహణపై శిక్షణ

మనప్రజాప్రతినిధి//తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా :-పోలీస్ స్టేషన్ రైటర్, సిసిటిఎన్ ఎస్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం పోలీసు పని విభాగాల నిర్వహణలో భాగంగా మంగళవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు పోలీసు స్టేషన్ రైటర్, సిసిటిఎన్ ఎస్ అంతర్జాల నమోదు సిబ్బందికి జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు విధుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అధనపు ఎస్పీ రవిందర్ తో కలిసి ఎస్పీ కె.నరసింహ ఐపిఎస్ శిక్షణ కార్యక్రమానికి హాజరై సిబ్బందికి వీధుల నిర్వహణపై సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఎస్పీ గ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో కేసులు పెండింగ్ లేకుండా పనిచేయాలని, ఎప్పటికప్పుడు కేసు వివరాలు సిసిటిఎన్ ఎస్ అంతర్జాలంలో నమోదు




చేయాలని తెలిపినారు. స్టేషన్ హౌజ్ అధికారికి సమన్వయంగా పని చేస్తూ ముందుకు వెళ్లాలని తెలిపినారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి రవిందర్ రెడ్డి, డిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ హరిబాబూ, రైటర్ విభాగం కో-ఆర్డినేటర్ సి ఐ రామకృష్ణా రెడ్డి, ఐ టి కోర్ ఆర్ ఎస్సై రాజశేఖర్, టెక్నికల్ టీం సిబ్బంది,డిసి ఆర్ బి సిబ్బంది, మహిళా సిబ్బంది ఉన్నారు.

# సీజ్ చేసిన ఎం.ఇ.ఓ



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 24:సత్తుపల్లి పట్నంలో కాకర్లపల్లి రోడ్ లో నడపబడుతున్న నారాయణ కార్పొరేట్ పాఠశాల కు చెందిన పుస్తకాల గోడౌను మంగళవారం సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు సీజ్ చేశారు. పుస్తకాలపై ఎమ్మార్పీ ధరలు లేకుండా పుస్తకాలు ముద్రించి నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తూ తల్లిదండ్రుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఏఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాల పుస్తకాల గోడౌన్ గోడౌన్ ఎదుట ధర్నా జరిగింది.విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు అక్కడికి చేరుకుని విచారించి పుస్తకాలు విక్రయించే భవనానికి తాళం వేశారు.సత్తుపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల గోడౌన్లు నిర్వహిస్తున్న పాఠశాలలపై తీసుకోవాలని, ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలను మూసివేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

# హ్యాట్రిక్ చేసిన విశ్వశాంతి





సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 24 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం( రాజీవ్ గాంధీ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం) ప్రకటించిన ట్రిపుల్ ఐటీ ఫలితాలలో స్థానిక విశ్వశాంతి విద్యాలయం విద్యార్థిని ఎండి. అర్షియా సీట్ సాధించింది. ఈ సందర్భంగా సోమవారం విశ్వశాంతి విద్యాలయం యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి అర్షియాతో పాటు ఆమె తల్లి రాబియాను శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. అర్షియా మాట్లాడుతూ... ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో తాను 569 మార్కులు సాధించినట్లు తెలిపారు.విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ...తమ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు గత మూడు సంవత్సరాలుగా వరుసగా ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించడం ద్వారా హ్యాట్రిక్ చేశారని పేర్కొన్నారు.ఈ విద్యా సంవత్సరం అర్షియా ,గత సంవత్సరం బిందు హాసిని , అంతకుముందు సంవత్సరం సాదియా ట్రిపుల్ లో సీటు సాధించడం జరిగిందన్నారు,ఈ ముగ్గురు విద్యార్థులు కూడా పేద విద్యార్థులేనని ,ప్రతిభ అనేది ఆర్థిక పరిస్థితిని బట్టి ఉండదని,ప్రోత్సహిస్తే ఇలాంటి విద్యార్థులు చదువులో సంచలనాలు సృష్టిస్తారు అనడానికి వీళ్ళే నిదర్శనం అన్నారు.

# మాకొద్దు ఈ రోడ్డు



మనప్రజాప్రతినిధి//మానకొండూర్ తేదీ 24 జూన్ :రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వంతడుపుల బై పాస్ రోడ్డులో నిర్మించిన రోడ్డు డివైడర్లను తొలగించాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.డివైడర్లు నిర్మించటం వల్ల ఎలాంటి ప్రయోజనం లేకపోగా,వాహనదారులకు ఇబ్బందులే ఎక్కువగా ఉన్నాయి.ఇదివరకు ఎలాంటి ట్రాఫిక్ జామ్ కాకుండా వాహనాలు సాఫీగా వెళ్లిపోయేవి.కానీ డివైడర్లు నిర్మాణం జరిగిన తర్వాత ట్రాఫిక్ జామ్ అవ్వటంతో పాటు వాహనదారులు ప్రతిరోజు నరకం చూస్తున్నారు.ఇరుకుగా ఉన్న రోడ్ల వలన వాహనదారులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు.ముఖ్య విషయం ఏమిటంటే కొందరు వాహనదారులు తమకు ఎదురుగా ఏ వాహనం రావడం లేదు అనే కారణంతో ఇష్టం వచ్చిన రీతిలో విపరీతమైన వేగంతో వాహనాలను నడుపుతున్నారు. ఇంతకుముందు ఎదురుగా ఒక వాహనం వస్తుందంటే ఇంకొక వాహనం మెల్లగా వెళ్లేది. ఇప్పుడు వన్ వే అవ్వడం వల్ల ఎదురుగా ఏ వాహనం లేదు,రావడం లేదు అనే కారణంతో కొందరు వాహనదారులు విపరీతమైన స్పీడుతో వెళ్తున్నారు.దీని వల్ల అప్పుడప్పుడు ప్రమాదాలు కూడా జరిగిన సందర్భాలున్నాయి.వెంటనే మధ్యలో ఉన్న డివైడర్లను తొలగించి,లైట్లను ఇరు ప్రక్కల అమర్చవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.స్మార్ట్ సిటీ అయిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఇదివరకే ఉన్న డివైడర్ ను,సెంట్రల్ లైట్స్ ను తొలగించిన సంఘటన అధికారులు,రాజకీయ నాయకులకు తెలియదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలేసి, అవసరమైన పనులు నిర్మాణాలు చేయకుండా హంగు, ఆర్భాటలతో సెంట్రల్ లైటింగ్ పెట్టి కలర్ లైట్స్ వేస్తె మండలం అభివృద్ధి జరిగినట్టేనా అంటూ దుమ్మెత్తి పోస్తున్నారు.మండల కేంద్రం లో ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నా లేనట్టే, ఆ ఆసుపత్రి లో ఏనాడూ సరి అయిన మందులు దొరకవు,డాక్టర్ లు కూడా సమయానికి రారు అని,ఇక డ్రైనేజి వ్యవస్థ నైతే చెప్పనక్కరలేదు,అవసరం లేని చోట వీధి లైట్స్,అవసరం ఉన్న చోట సీసీ రోడ్లు నిర్మాణం చేయకపోవటం,ప్రజలకు అవసరమైన పనులు వదిలిపెట్టి, కేవలం కమిషన్ కక్కుర్తి కోసం అవసరం లేని నిర్మాణాలు చేపట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



మనప్రజాప్రతినిధి//కొత్తగూడ జిల్లా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థానంలో నివారణా వారోత్సవాల పోస్టర్లను విడుదల చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ అవగాహనా వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం రోజు ఎస్పీ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే ఆరోగ్య ప్రభావాలు,ఆర్థిక,సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ జిల్లా పోలీసు శాఖ తరఫున నిత్యం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.యువత,విద్యార్థులు మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ అమూల్య జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు.విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు.మత్తు పదార్థాలైన గంజాయి,డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఆరోగ్యంపై పడే హానికర ప్రభావాలతో పాటు ఆర్థిక నష్టాలు,సమాజంలో గుర్తింపు గౌరవం ఉండదని సూచించారు.ఈ డ్రగ్స్ నిర్మూలన కొరకు జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు.యవత,విద్యార్థులు మత్తు పదార్థాలకు, గంజాయికి దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని పిలుపునిచ్చారు.జిల్లాలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే వెంటనే పోలీసులు వారికి సమాచారం అందించాలని అన్నారు.అనంతరం మిషన్ పరివర్తన్ మాదక ద్రవ్యాల సమాజ నిర్మూలనే లక్ష్యంగా తయారు చేసిన పోస్టర్లను ఆవిష్కరించి డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా ప్రతి ఒక్కరూ సైనికుల వలె పాటుపడాలన్నారు.డ్రగ్స్ నిర్మూలన సోల్జర్ గా నమోదు చేసుకోవడానికి లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చు అన్నారు. డ్రగ్స్ నిర్మూలన సోల్జర్ గా నమోదు చేసుకోవడానికి లింక్డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా సెలబ్రిటీల మెసేజ్ లు చూచుటకు లింక్ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,సీఐ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,వన్ టౌన్ సీఐ కరుణాకర్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి, అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి,ఆర్ఐలు నరసింహారావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యలో నిలిపివేసిన బ్రిడ్జి



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: చేర్యాల మండలం కడవేరుగు గ్రామ శివారులో మధ్యలో నిలిపివేసిన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఎం బృందం బ్రిడ్జి ని సందర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భగా వెంకట మావో మాట్లాడుతూ కడవేరుగు గ్రామం తోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న బ్రిడ్జి నిర్మాణ సమస్యను పరిష్కరించాలని గతంలో సిపిఎం పార్టీ పోరాట ఫలితంగా గత ప్రభుత్వం ?రెండు కోట్ల ఎనబై లక్షల నిధులు విడుదల చేసినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు, కాంట్రాక్టర్ ల నిర్లక్ష్యం వల్ల బ్రిడ్జి నిర్మాణ పనులు అర్థాంతంగా నిలిచిపోయాయని అన్నారు. వర్షాలు పడే అవకాశం ఉండడంతో గతం కంటే ఎక్కువగా ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు.పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. లేని యెడల సిపిఎం పార్టీ ఆద్వర్యంలో ఆయా గ్రామాల ప్రజలను ఏకం చేసి ఆందోళన,పోరాటాలు చేపడతామని హెచ్చరించారు,ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్,సీపీఎం కడవేరుగు గ్రామ శాఖ కార్యదర్శి మర్యాల సత్తయ్య, పిట్టల శ్రీనివాస్, పిట్టల యాదగిరి, శ్రీ రాముల మహిపాల్, కోడూరు బుచ్చయ్య, మల్లయ్య,ఆంజనేయులు, బాగోతం బాబు, ప్రశాంత్,నాగరాజు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# పేదలకు అల్పాహార పంపిణీ

నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి: లయన్స్ క్లబ్ నేరేడుచర్ల అధ్యక్షులు జీలకర్ర రామస్వామి నేతృత్వంలో, రిటైర్డ్ ఉపాధ్యాయులు చావా వీరభద్ర రావు ఆర్థిక సహకారంతో, వారి 92వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ రోజు ఉదయం నేరేడుచర్ల మెయిన్ సెంటర్‌లో సుమారుగా 300 మంది పేదలకు అల్పాహారం అందజేయడం జరిగింది.ఈ సేవా కార్యక్రమానికి జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, లయన్స్ క్లబ్ చేపట్టిన ఈ అనేక సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. పేదలకు సేవ చేయడం వలన మనిషిగా మన వంతు బాధ్యతను నిర్వర్తించినట్టు అవుతుందని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, సత్యనారాయణ రెడ్డి, క్లబ్ కోశాధికారి షేక్ యూసుఫ్, క్లబ్ సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, చిలక రాజు శ్రీను, మూల గుండ్ల వెంకట్ రెడ్డి, విశ్వనాథ్, బసవ కోటేశ్వరరావు, కొనతం ఆదిరెడ్డి, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదల పక్షాన పోరాటం చేస్తాం



-మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మనప్రజాప్రతినిధి//మానకొండూర్ తేదీ 24జూన్:ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం లో మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ స్కీమ్ లన్ని స్కామ్ లేనని స్థానిక సంస్థల ఎన్నిల కొరకే అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరిట ముగ్గులు, రైతుల పేరిట సంబరాలు జరుపుకుంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు.ప్రతి గ్రామంలో కాంగ్రేస్ నాయకులతో కమిటి వేసి కాంగ్రేస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేశారని అన్నారు.అర్హులకు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇల్లు రాని నిరుపేదల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.కాంగ్రెస్ నాయకులు స్థానిక సంస్థాగత ఎన్నికలలో ఓట్ల కోసం వస్తారని, అప్రమత్తంగా ఉండాలని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం అనేక హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ చేతిలో మరోసారి మోసపోవద్దని అన్నారు. ముఖ్యంగా రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ నేతలపై కేసులు పెడుతూ, నోటీసులు ఇస్తూ ప్రజలను పక్కదారి పట్టిచ్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు.26న మానకొండూర్ మండల కేంద్రంలో జరిగే మహాధర్నా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇంచార్జ్ చైర్మేన్ ఎన్నికైన గౌడుగు తిరుపతి ని అభినందించి సన్మానించినారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,రైతు బందు అధ్యక్షులు చెరుకు రాజిరెడ్డి,కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



-కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజా అఖిల్

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:ఆస్పత్రిలో చికిత్స పొంది, ఆర్థిక ఇబ్బందులతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా సోమవారం మండలంలోని దుద్దెడ గ్రామానికి చెందిన కొమ్ము నరసయ్య 20 వేల రూ"శివాజీ గారి ఇంద్రజ 16 వేల విలువ గల చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజా అఖిల్ యాదవ్, దుద్దెడ కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి నియోజకవర్గంలో ప్రజల కోసం పాటుపడుతున్న ప్రజా నాయకుడని అన్నారు. బాధిత కుటుంబం స్థానిక కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కొమ్ము మల్లికార్జున మాదిగ, కొండపాక సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంజా చిరంజీవి యాదవ్, ఇంద్రమ్మ కమిటీ సభ్యుడు బాకీ రాజశేఖర్, సీనియర్ నాయకులు ఆరేపల్లి శ్రీనివాస్ గౌడ్, మిద్దె సెంబయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# దిష్టిబొమ్మ దగ్నం



-ఇరాన్ పై అమెరికన్ సామ్రాజ్యవాద దురాక్రమణ దాడిని ఖండించండి.

సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి : ఇరాన్ దేశంపై అమెరికన్ సామ్రాజ్యవాదులు చేసిన యుద్ధ దాడిని ప్రపంచ ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, సిపిఎం, సిపిఐ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఇరాన్ పై అమెరిక, ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా ఈరోజు పాత సెంటర్ వద్ద సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్, సిపిఐ, సిపిఎం సత్తుపల్లి మండల కమిటీల ఆధ్వర్యంలో ట్రంపు దిష్టిబొమ్మ దగ్నం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గంటా శ్రీనివాసరావు, సిపిఎం డివిజన్ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, సిపిఐ మండల నాయకులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ మార్కెట్ ను జయించడం కోసం అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ తొత్తు ప్రభుత్వాలను ఆసరా చేసుకొని మిగతా ప్రపంచ దేశాలపై దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఆసియా ఖండంలో పట్టు సాధించడం కోసం ఇజ్రాయిల్, పాకిస్తాన్,దక్షిణకొరియాలను స్థావరాలుగా ఏర్పరచుకొని తనను ఎదిరించిన దేశాలపై యుద్ధాలు చేస్తుందని వారు అన్నారు. ఒక కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చికుక్కగా ప్రచారం చేయాలనే సామెత. ఈ సామెత ఆధారంగా అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ వద్ద అనుబాంబులు ఉన్నాయంటూ గత కొంతకాలంగా గోబెల్స్ ప్రచారం చేస్తూ ఇప్పుడు దాడులకు దిగారని ఆరోపించారు. అమెరికన్ సామ్రాజ్యవాదులకు ఇది వెన్నతో పెట్టిన విద్య అని, గతంలో సద్దాం హుస్సేన్ తదితరులు అందర్నీ కూడా ఈ విధంగా ప్రచారం చేసి చంపాలని కుట్రలు చేసిందని ఆరోపించారు. అను బాంబులు ఉంటే యుద్ధాలు చేయాలనుకుంటే మరి ప్రస్తుతం పాకిస్తాన్ దగ్గర వందల కొలది అనుబాంబులు ఉన్నాయని అమెరికానే చెప్పింది,మరి వారి మీద ఎందుకు యుద్ధం చేయట్లేదని ప్రశ్నించారు? దీని అర్థం అను బాంబులు కాదని తన చెప్పు చేతుల్లో ఉండని దేశాలను ఈ విధంగా బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఒకవేళ ఇరాన్ వద్ద అనుబాంబులు ఉంటే అమెరికా చేసిన దాడులకు ఈపాటికి ప్రపంచ వ్యాప్తంగా రేడియేషన్ పెరగాల్సి ఉండే, కానీ ఇంతవరకు రేడియేషన్ ఏ మాత్రం లేదని యుఎన్ఓ ప్రకటించడాన్ని పట్టి చూస్తే అక్కడ అణు స్థావరాలు లేవని ప్రపంచానికి అర్థమైందని అన్నారు. పాలస్తీనా ప్రజల మీద ఉక్రెయిన్ ప్రజల మీద ఇజ్రాయిల్ దాడులు చేసినప్పుడు నోరు మెదపని భారత ప్రభుత్వం కూడా , తన దేశాన్ని రక్షించుకునే శక్తి ఇరాన్ కి ఉన్నదని నిరూపించుకునేటందుకు ఇజ్రాయిల్ మీద దాడి చేసిన వెంటనే ఆగ మేఘాల మీద మోడీ ప్రభుత్వం స్పందించిన తీరును బట్టి చూస్తే, భారత ప్రభుత్వం కూడా సామ్రాజ్యవాదులకు వంతపాడుతుందనిఅన్నారు అందుకే భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ తో దౌత్య సంబంధాలను తెగదెంపులు చేసుకోవాలని డిమాండ్ చేసినారు. ఇజ్రాయిల్ అమెరికన్ సంయుక్త కుట్రతో ఇరాన్ పై దాడి చేయడాన్ని ప్రపంచ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. సామ్రాజవాదుల కుట్రలను, భారత ప్రభుత్వ ద్వంద్వ నీతి పరిపాలనను అర్థం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసినారు . ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి శరత్, అఖిల భారత రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు నాగిరెడ్డి, డివిజన్ నాయకులు నడుకుదురు భాస్కర్, బొజ్జ విశ్వనాథం,వెంకటేశ్వరరావు, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కుంట కృష్ణ, బాబు, ప్రకాష్ రావు సిపిఎం మండల కార్యదర్శి జాజిరి శ్రీను, టౌన్ కార్యదర్శి కోలికపోగు సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్: అర్హులైన నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలనే కాంగ్రెస్ ప్రభుత్వ మంచి ఆలోచన ధోరణికి నిదర్శనం ఈరోజు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లనిర్మాణ భూమి పూజ కార్యక్రమం అన్నారు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు. మంగళవారం రోజు రవీందర్ గ్రామపంచాయతీ పరిధిలోని తుప్పుడు నరసవ్వ అనే అర్హురాలికి ఇంటి నిర్మాణంలో భాగంగా పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులతో కలిసి భూమి పూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వనాథ్ పల్లి - రవీంద్రనగర్ గ్రామపంచాయతీకి సంబంధించి ఆరు ఇల్లు మంజూరు అవగా గత నాలుగు రోజుల కింద సిద్దిపేట జిల్లా ఇన్చార్జ్ మినిస్టర్ గడ్డం వివేక్ చేతుల మీదుగా గజ్వేల్ లో ప్రొసీడింగ్స్ అందుకున్న విషయం తెలిసిందే. నిరుపేద అయినా తుప్పుడు నరసవ్వ గత 15 ఏళ్ల నుంచి కిరాయి ఇళ్లల్లో ఉంటూ జీవనం సాగిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆమెకు ఇల్లు మంజూరు కావడం నరసవ్వతో పాటు మాక్కూడా ఎంతో సంతోషంగా ఉందని, ఈ ఇళ్ల మంజూరు పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జి మినిస్టర్ గడ్డం వివేక్, డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు . నిజమైన అర్హులకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అర్హులైన మిగతా వారికి కూడా అతి త్వరలో ఇండ్లు మంజూరు అయ్యే విధంగా మేము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండపాక అగ్రికల్చర్ మార్కెట్ వైస్ చైర్మన్ బట్ట పరుశరాములు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొమురయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మూడోజు సిద్ధులు, హౌసింగ్ ఏఈ శిల్ప , ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కార్యదర్శి గీత, గ్రామస్తులు పాల్గొన్నారు

# జనగామ నియోజకవర్గం అభివృద్ధి కొమ్మూరి తోనే



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం తరిగొప్పుల మండలంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు, గౌరవ డిసిసి అధ్యక్షులు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ , ఆధ్వర్యంలో తరిగొప్పుల గ్రామ శాఖ అధ్యక్షులు పండుగ కనకయ్య, అధ్యక్షతన మండల కేంద్రంలో, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మరియు రైతుల, ఆధ్వర్యంలో ఘనంగా రైతు భరోసా సంబరాలు నిర్వహించడం జరిగినది, ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతు భరోసా కింద ఖర్చు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొనియాడారు, ఈ సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించినటువంటి పాలాభిషేక కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు చిలువేరు సంపత్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగినది, అదేవిధంగా తరిగపుల గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ నిత్యానందం, మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలందరూ ఒకే తాటిపై ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలియజేయడం జరిగినది, అదేవిధంగా మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి యాకూబ్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి, బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి పథకాలకు చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులైనటువంటి వారు ప్రభుత్వంపై నిందలు, వేస్తున్నారని అలాంటి వారికి ప్రజలే రానున్న స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్తారని మాట్లాడడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్,తరిగొప్పుల గ్రామ శాఖ అధ్యక్షులు పండుగ కనకయ్య, జనగాం జిల్లా జనరల్ సెక్రెటరీ బృంగి శివకుమార్, తరిగొప్పుల మండల ఉపాధ్యక్షులు సిరిగిరి దాసు,తరిగొప్పుల మండల ఉపాధ్యక్షులు సాయి రెడ్డి, తరిగొప్పుల గ్రామ ఉపాధ్యక్షులు చెన్నూరు మహేందర్, తరిగొప్పుల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మినిస్టర్ వివేక్ ను కలిసిన కొమ్ము



మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:మంగళవారం రోజు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నివాసంలో సిద్దిపేట జిల్లా ఇన్చార్జ్ మినిస్టర్ గడ్డం వివేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా పార్టీకి సంబంధించి పలు విషయాలపై చర్చించినట్టు విజయ్ కుమార్ తెలిపారు. కొమ్ము విజయ్ తో పాటు మినిస్టర్ ను కలిసిన వారిలో రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి , ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్, అంకిరెడ్డిపల్లి ఉప సర్పంచ్ నర్సింగరావు, తిమ్మారెడ్డి పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బ్రహ్మం, మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక నిఘా ఏర్పాటు

మనప్రజాప్రతినిధి// చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గ చేర్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రొబిషనరీ ఎస్ఐ సమత, మాట్లాడుతూ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా పోలీస్ కమిషనర్ అనురాధ ఐపిఎస్ ఆదేశానుసారం విద్యార్థిని విద్యార్థులకు, ప్రజలకు యువకులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరము యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉంటామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




-గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాకు ప్రతి ఒక్కరూ సహకరించాలి
-ముఖ్యంగా యువత ఆనందం కొరకు అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు

# మాదక ద్రవ్యాలపై అవగాహన

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం అడిషనల్ డీసీపీ ఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్, ఇందిరా నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో స్లోగన్ రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. నినాద రచన పోటీలలో ప్రతిభ చూపిన విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ మత్తు పదార్థాలు అలవాటుపడి యువత తమ మేధాశక్తిని వృథా చేసుకోకూడదన్నారు. డ్రగ్స్ ఒకసారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్గా ఎంచుకుంటోందని, దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారని ఆయన అన్నారు. సహనం కోల్పోయి ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాలాంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. స్కూళ్లు, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో టిజిఎవన్ బి డిఎస్పి శ్రీధర్ సి ఐ విజయ్, ఖమ్మం ఆర్బన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ పాల్గొన్నారు.





# యోగా దినోత్సవం

మనప్రజాప్రతినిధి//జవహర్ నగర్: ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగ గురువు శంకరాచారి ఆధ్వర్యంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని సాయి భవాని ఫంక్షన్ హాల్లో యోగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ, “నాకు ఇప్పుడు 72 ఏళ్ల వయసు ఉందని. నా ఆరోగ్య రహస్యం ప్రతి రోజూ యోగా చేయడమే,” అని తెలిపారు. యోగా వల్ల శరీరం, మనసు కూడా ఆరోగ్యంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా హఠ యోగ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శంకరాచారి మాట్లాడుతూ, యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా, మనస్సు, శరీరం, శ్వాసపై నియంత్రణ కలిగించే గొప్ప శాస్త్రమని వివరించారు. యోగాను ప్రతిరోజూ ఆచరించడం వల్ల ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరిగి, ఒత్తిడి ఆందోళన తగ్గుతుందని అన్నారు. రక్తపోటు మధుమేహం లాంటి దీర్ఘ కాలిక వ్యాధులను నయం చేయడంలో యోగ బ్రహ్మాస్త్రం లా పనిచేస్తుందని తెలిపారు. చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ యోగ సాధన చేస్తూ ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ప్రజల్లో యోగ పై అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఎందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ యోగా ఆసనాలతో పాటు అందులోని మెళకువలను ఆసక్తిగా నేర్చుకుంటూ చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, జవహర్ నగర్ మాజీ మేయర్ లు దొంతగాని శాంతి కోటేశ్ గౌడ్, మేకల కావ్య, బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు వచన్ కుమార్, గోగుల సరిత, టీ పీ సీ సీ కార్యదర్శి గోగూరి దేవేందర్ రెడ్డి, జవహర్ నగర్ సీఐ సైదయ్య, అడ్మిన్ ఎస్ ఐ ఇద్రిస్ అలీ, మహిళా ఎస్ ఐ బీ మమత, జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, డీ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్, రాష్ట్ర బీసీ సంఘాల జే ఏ సీ చైర్మన్ కుందారం గణేష్ చారి, మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు వివిధ పార్టీల అధ్యక్షులు, ప్రజా సంఘాల నాయకులు పెద్దయెత్తున ప్రజలు పాల్గొన్నారు.






# రైతు భరోసా నిధులు విడుదల

మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట్ భూంపల్లి: అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఇన్చార్జ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు. మరియు గజాబింకర్ అశోక్ సిద్దిపేట జిల్లా నేషనల్ కాంగ్రెస్ వారియర్ అధ్యక్షులు



# ఇండ్ల కోసం ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దు

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్: రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలని సదుద్దేశంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు పరుస్తున్న సమయంలో కొంతమంది దళారులుగా తయారయ్యి ఇల్లు ఇప్పిస్తాం మాకు డబ్బులు ఇవ్వండి అంటూ ప్రజలను మభ్యపెడుతున్నట్టు మా దృష్టికి వచ్చిందని, ఇలాంటి దళారులకు ఏ ఒక్కరూ ఒక్క రూపాయి కూడా ఇచ్చి మోసపోవద్దని నిజమైన అర్హులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా ఉండి ఇల్లు కచ్చితంగా అందించి తీరుతుందని అన్నారు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్. మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి మచ్చ తెచ్చే విధంగా ఎవ్వరు ప్రవర్తించిన, వారు ఏ పార్టీ బ్రోకర్లు ఐన ఉపిక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను పార్టీలకతీతంగా ప్రజలందరికీ నేరుగా అందేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలన్నారు. రైతు భరోసా పథకం లో భాగంగా వానాకాలం పంటల సేద్యానికి గాను ఎకరాకు 6 వేల చొప్పున రైతుల ఖాతాలో జమ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యావత్ తెలంగాణ రైతుల పక్షాన ధన్యవాదాలుతెలియజేశారు. ఈకార్యక్రమంలొ ఐఎన్టియుసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, అంకిరెడ్డి పల్లి మాజీ ఉపసర్పంచ్ జాలిగామ నర్సింగ రావు, గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ లు ఆకారం సరోజ శ్రీనివాస్,శ్రవణ్, తిమ్మరెడ్డి పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బ్రాహ్మం, జప్తినాచారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిములు, ఎన్ఎస్యుఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి భాను, ఇందిరామ్మా కమిటీ సభ్యులు కిషన్,మల్లయ్య, నాగరాజు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: ఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ నియోజకవర్గం ఆరోగ్య ప్రదాత,విద్యాదాత ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ని హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని పరామర్శించడం జరిగింది పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాలనర్సయ్య సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పెడుతల ఎల్లారెడ్డి నాలుగు మండలాల యూత్ ఇంచార్జి శివగారి అంజయ్య కొమురవెల్లి మాజీ డైరెక్టర్ కొంగరి గిరిధర్ యూత్ అధ్యక్షులు యాట బిక్షపతి పాల్గొన్నారు

